క్లుప్తంగా

నారుమడులు త్వరితగతిన పూర్తి చేయాలి

భీమవరం అర్బన్: సార్వా సాగులో నారుమడులు త్వరితగతిన పూర్తి చేయాలని మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ రైతులకు సూచించారు. భీమవరంలో వ్యవసాయ కార్యాలయంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. రైతులు సార్వా సాగులో ముందుగా మేల్కొని వరినాట్లు పూర్తి చేస్తే సాగు చివరి అంకంలో అక్టోబర్, నవంబర్‌లలో వచ్చే భారీవర్షాలు, తుఫాన్ దాటి నుంచి పంటను రక్షించుకోవచ్చన్నారు. గత నెల మొదటి వారంలోనే పంటకాలువలు ద్వారా సాగు నీటిని విడుదల చేశారని, తొలకరి వర్షాలు పడుతున్నాయని వరినారిమడులు పూర్తి చేయాలని కోరారు. డీసీఎంఎస్‌లో యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు.

జోరుగా పంటబోదె తవ్వకం పనులు

మొగల్తూరు: తీర ప్రాంత గ్రామాలైన పేరుపాలెం నార్త్, సౌత్ గ్రామాల్లోని పంట బోదెల్లో మట్టి మేటలు వేయడంతో నీటి ప్రవాహం నిలిచిపోయింది. దీంతో స్థానిక రైతుల సూచనల మేరకు నార్త్, సౌత్ గ్రామాల్లో పంట బోదె తవ్వకం పనులు చేపట్టారు. ఈ పనులను ఏపీఓ వై.శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. సరుగుడు, మామిడి తోటల మధ్యలోంచి పంట బోదెలు వెళ్లడం వల్ల మట్టితో కప్పడిపోయాయని వాటిని తొలగించి శివారు ప్రాంతాలకు సాగు నీరందిలే కృషి చేస్తున్నామని వివరించారు.

కల్చరల్ పోటీల్లో డీఎన్నార్ విద్యార్థిని ప్రతిభ

పాలకొల్లు సెంట్రల్: దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎం.హర్షిత పెయింటింగ్‌లో ప్రథమ స్థానం సాధించింది. బుధవారం నరసాపురం వైఎన్ కళాశాలలో భారత ప్రభుత్వం యువజన, మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం పశ్చిమగోదావరి జిల్లా, వైఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కల్చరల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.హర్షిత పెయింటింగ్‌లో ప్రథమస్థానం, బృందనృత్యంలో శ్రేయ, శైలజ, వరలక్ష్మి, శృతి, లక్ష్మి, శ్రీలక్ష్మి బృందం మూడువ స్థానంలో నిలిచారు. జిల్లా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ శోబారాణి, అధ్యాపకులు, సహ విద్యార్థులు అభినందించారు.

అక్టోబర్ చివరి వారంలో శెట్టిబలిజ మహానాడు

పాలకొల్లు సెంట్రల్: అన్ని రాజకీయ పార్టీలు శెట్టిబలిజ కులాన్ని ఓటు బ్యాంకు రాజకీయాలుగా ఉపయోగించుకుంటూ నిర్లక్ష్యం చేస్తున్నాయని శెట్టిబలిజ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కుక్కల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని సగంచెరువు గ్రామంలో శ్రీనివాస్ నివాసం వద్ద సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కొందరు కుల నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం కులాన్ని తాకట్టు పెట్టి ఇతర కుల నాయకులతో తమ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేయకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఈ సంవత్సరం అక్టోబర్ చివరి వారంలో శెట్టిబలిజ మహానాడు ఏర్పాటు చేసేందుకు సమాయత్తం అవుతున్నామన్నారు. కార్యక్రమలో డాక్టర్ దొమ్మేటి సుధాకర్, జక్కంశెట్టి రాజేంద్రప్రసాద్, జోగి పండు, గూడూరి హనుమంతురావు పాల్గొన్నారు.

వయస్సుకు తగినట్లుగా మాట్లాడాలి

పాలకొల్లు సెంట్రల్: ×మీ వయస్సుకు తగ్గట్టు మీరు హుందాగా మాట్లాడితే బాగుంటుందని మాజీ ఎంపీ చేగొండి హరిరామ జోగయ్యను ఉద్దేశించి చింతలపూడి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు అన్నారు. బుధవారం నాగబాబు తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ సుమారు 40 ఏళ్ల రాజకీయ అనుభవం హరిరామ జోగయ్య ఒక భాధ్యత కలిగిన ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై ఇలా మాట్లాడడం ఎంతవరకూ సబబని ప్రశ్నించారు. జోగయ్యను విమర్శించాలన్నా అతని వయస్సు గుర్తుకువస్తుందన్నారు. అటువంటి జోగయ్య ఆయన వయస్సును మరిచి మాట్లాడడం దారుణమని అన్నారు. ఇకనైనా ఇలాంటి చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవు పలికారు.

మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జెడ్పీటీసీ

పెనుమంట్ర: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణను బుధవారం మధ్యాహ్నం జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం వసతుల గురించి పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న మెనూలో మార్పులు చేసిన తరువాత భోజనం చాలా రుచికరంగా ఉంటుందని పాఠశాలలో కూడా అన్ని సౌకర్యాలతో పాటు విద్యాబోధన కూడా బాగానే ఉంటుందని విద్యార్థులు సుభాషిణికి వివరించారు.

నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖల మార్పు



వీరవాసరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



15వ వార్డులో రోడ్ల నిర్మాణానికి ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

వీరవాసరం: నాడు-నేడు పనులు తో పాఠశాలలో రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం ఎమ్మార్కె జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ।అమ్మ ఒడి। నగదు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కు మెరుగైన బాటలు పరుస్తుందన్నారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరవల్లి విజయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గానాగమల్లేశ్వరరావు, సర్పంచి చికిలే మంగతాయారు, మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ గొలగాని సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీలు మానుకొండ ప్రదీప్ కుమార్, పోలిశెట్టి సత్యనారాయణ, గెద్దం భారతి, వీరవల్లి శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎం. సుందర్రాజు, ఎంపీడీవో కే. జ్యోతి తదితరులు

ఉత్తీర్ణత శాతం తగ్గడంపై ఆగ్రహం

సాక్షి, భీమవరం: పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిలేని విద్యార్థులను నిలబెట్టి ప్రశ్నించడం పరిపాటి. అయితే దీనికి భిన్నంగా వీరవాసరం జెడ్పీ హైస్కూల్లో గడిచిన విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత తక్కువ కావడానికి కారణాలపై ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తీర్ణులు అవ్వపోవడానికి ఉపాధ్యాయులు కూడా బాధ్యత వహించాలని సుతిమెత్తగా ఉపాధ్యాయులను మందలించారు. సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులను పిలిచి విద్యార్థులు ఫెయిల్‌కు అవ్వడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉత్తీర్ణత పెంచేందుకు జిల్లా విద్యా శాఖ అధికారి ఆర్. వెంకట రమణ, మండల విద్యా శాఖ అధికారి ఎంఎన్. శ్రీమన్నారాయణలు చర్యలు తీసుకోవాలని కోరారు.

మరింతగా భీమవరం పట్టణాభివృద్ధి

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నామని, దీనిలో భాగంగా ప్రతి వార్డులో కూడా శివారు ప్రాంతాలకు కూడా సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని 15వ వార్డులో అక్కడి ప్రజల కోరిక మేరకు సీసీ రోడ్లు నిర్మించేందుకు ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పరిశీలించారు. వెంటనే ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని మున్సిపల్ డీఈ విజయ్‌ని ఆదేశించారు. అనంతరం వీరమ్మ పార్కు వద్ద రోడ్డును పరిశీలించి ఇక్కడ కూడా డ్రెయినేజీని నిర్మించడానికి వెంటనే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట పార్టీ నాయకులు చిన్నమిల్లి వెంకటరాయుడు, ముద్దల కరుణ్ కుమార్, కొట్టి కుటుంబరావు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గొల్లవానితిప్ప పీహెచ్‌సీ వైద్యురాలు

సాక్షి, భీమవరం: ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు మానవతా దృక్పథంతో వ్యవహరించి వారికి వైద్యం చేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. కాకినాడ జిల్లా నుంచి భీమవరం మండలం గొల్లవానితిప్ప పీహెచ్‌సీ వైద్యురాలిగా బదిలీపై వచ్చిన డాక్టర్ సిహెచ్ ధనలక్ష్మి బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

లస్కర్ పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న హరేరామ్

సాక్షి, భీమవరం: గ్రామాల్లో సాగునీటి సరఫరాకు రైతులకు ఎంతగానో ఉపయోగపడే లస్కర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం భీమవరం సీఐటీయూ కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జుత్తిగ నర్సింహమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్ మాట్లాడుతూ పంట, మురుగు కాలువలు ఆధునికీకరణ పనులు చేపట్టకపోవడంతో సాగునీరు సక్రమంగా సరఫరా గాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో 350 లస్కర్ పోస్టులకుగాను కేవలం 47 మంది మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులున్నారని 197 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నప్పటికీ వారికీ తక్కువ మొత్తంలో జీతాలివ్వడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబురావు, చిర్లా పుల్లారెడ్డి, సహాయ కార్యదర్శి కిలారి తవిటి నాయుడు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యాతం నాగేశ్వరరావు సేవలు చిరస్మరణీయం



నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

పాలకోడేరు : భీమవరం తాలూకాలో రైస్ మిల్లు ఉద్యమ విస్తరణలో యాతం నాగేశ్వరావు సేవలు చిరస్మరణీయం అని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జేఎన్వీ గోపాలన్ కొనియాడారు. బుధవారం శృంగవృక్షం జయలక్ష్మి రైస్ మిల్ వద్ద నాగేశ్వరరావు సంతాప సభ నిర్వహిచారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ 1962లో భీమవరం తాలూకా రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేయడంలో నాగేశ్వరరావు కీలకపాత్ర పోషించారు అన్నారు. యాజమాన్యాలు సంఘం పెట్టుకోవడానికి అనేక ఆటంకాలు కలిగించినా కార్మికులందరినీ ఐక్యంగా నిలబెట్టి పోరాటాలు నిర్వహించారు అన్నారు. ఈ సభలో భీమవరం తాలూకా రైస్ మిల్ వర్కర్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కలిపింది సత్యనారాయణ, బి.వాసుదేవరావు, రైస్ మిల్ వర్కర్ల యూనియన్ నాయకులు కొత్తల సత్తిబాబు, బద్రిరాము, సెడగం అప్పారావు, కాడల్ రమణరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

నేడు చిలుకూరు, పాములపర్రులో జగనన్న సురక్ష

ఉండి : మండలంలోని చిలుకూరు, పాములపర్రు గ్రామాల్లో గురువారం ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఏవీ అప్పారావు తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు.

నేడు అయిభీమవరంలో జగనన్న సురక్ష

ఆకివీడు : మండలంలోని అయిభీమవరం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం ఉదయం 9.30కి ప్రారంభం అవుతుందని సర్పంచ్ గాలి సామ్రాజ్యం బుధవారం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాల్ని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పంపిణీ చేస్తారని చెప్పారు. కార్యక్రమానికి జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మీ హాజరవుతారని చెప్పారు.

జగనన్న సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలో గురువారం 14,29,3 వార్డు సచివాలయాల్లో జగనన్న సురక్ష క్యాంపుల నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి.సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ ఇప్పటివరకు పట్టణంలో 7 సచివాలయాల్లో క్యాంపులు నిర్వహించామన్నారు. మొత్తం 3606 వినతులు రాగా వాటిలో 2996 పరిష్కరించామన్నారు. అలాగే వివిధ రకాల సర్టిఫికెట్లు మొత్తం 2400 జారీ చేయగా వాటిలో ఇప్పటివరకు 1705 సర్టిఫికెట్లు అందించామని మిగిలిన 695 సర్టిఫికెట్లను నేటి నుంచి జరిగే క్యాంపుల్లో లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. జగనన్న సురక్ష క్యాంపులను పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

ఇళ్ల నిర్మాణంలో గృహనిర్మాణ సంస్థకు అగ్రస్థానం



ఫొటో ఎగ్జిబిషన్ తిలకిస్తున్న ఆర్డీవో రాజు

సాక్షి, భీమవరం: గృహ నిర్మాణ సంస్థ గూడు లేని నిరుపేదలకు అనేక లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టి దేశంలోనే అగ్రస్థానంలో ఉందని భీమవరం ఆర్డీవో దాసి రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమవరం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో బుధవారం 45 ఏళ్ల ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయగా రిటైర్డ్ ఉద్యోగులును శాలువలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. అలాగే రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణసంస్థ పీడీ పిచ్చియ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు పెద్ద పీట



పైప్‌లైన్‌ను ప్రారంభిస్తున్న కనుమూరి అబ్బాయిరాజు, పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. మండలంలోని చెరుకుమిల్లి శివారు కమతవానిగూడెం -చిన ఉప్పరగూడెం ప్రాంతాలకు జల జీవన్ మిషన్ నిధులు రూ.13 లక్షలతో నిర్మించిన పైప్‌లైన్‌ను, కమతవాని గూడెంలో జెడ్పీ నిధులు రూ.5 లక్షలు, ఎంపీపీ నిధులు రూ.4 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును బుధవారం పీవీఎల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేశామన్నారు. జెడ్పీటీసీ, మండల పరిషత్‌నిధులు, గడప గడపకూ మన ప్రభుత్వం నిధులతో పాటు, ఇతర గ్రాంట్లను వినియోగిస్తున్నామని చెప్పారు. పలు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా వచ్చిన రూ. 20 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయినేజీ సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. చెరుకుమిల్లి గ్రామంలో రూ. 8.50 లక్షలతో సంప్‌ను నిర్మించి గ్రామ ప్రజలకు రక్షిత నీరు సరఫరా చేస్తున్నామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు కనుమూరి అబ్బాయిరాజు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో జెడ్పీటీసీ రూ. 2 లక్షలు, సర్పంచ్ నందమూరి ప్రకాశం రూ. 2 లక్షలు ఇచ్చి పనులు పూర్తి చేయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కఠారి జయలక్ష్మీ, సర్పంచ్ ప్రకాశం, వైస్ ఎంపీపీ సైదాల సూర్యనారాయణమూర్తి, గ్రామ పెద్ద మంతెన సునీల్ వర్మ, పార్టీ గ్రామ అధ్యక్షులు మంతెన సీతారామరాజు(సుఖీ), సొసైటీ మాజీ అధ్యక్షులు దాట్ల చిట్టి సుబ్బరాజు, ఆర్బీకే అధ్యక్షులు మంతెన రాంబాబు, మంగపతిరాజు, వేగేశ్న సత్యనారాయణరాజు, ఎరిచర్ల సాంబర్లిన్, గ్లాడ్‌సన్, అద్దంకి ప్రసాద్, కురెళ్ల మాణిక్యాలరావు, సాల్మన్‌రాజు, కమతం కాంతారావు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

లయన్స్ సేవలలో మహిళల పాత్ర పెరగాలి



లయన్స్ అభయ క్లబ్ ప్రమాణస్వీకారోత్సవంలో మహిళా కౌన్సిలర్లను సభ్యులుగా చేర్చుకున్న ఎమ్మెల్సీ వంకా

ఎమ్మెల్సీ, లయన్స్ మల్టీపుల్ చైర్‌పర్సన్ వంకా రవీంద్రనాథ్

ఆకివీడు : సేవ చేయడం ఓ భాగ్యమని ఎమ్మెల్సీ, లయన్స్ మల్టీపుల్ చైర్‌పర్సన్ వంకా రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక షాదీ ఖానా ఆవరణలో బుధవారం లయన్స్ అభయ క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వంకా మాట్లాడుతూ సేవారంగంలో మహిళలు తగినంతగా లేరన్నారు. లయన్స్ వేదికగా మహిళలు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పడిన కమిటీ ప్రతినిధులంతా తమ సేవల్ని విస్తృతపరచాలన్నారు. లయన్స్ మోటుపల్లి శ్రీనివాసరావు, సుబ్బారావుల దాతృత్వంతో ఇచ్చిన 20 సెంట్ల స్థలంలో వృద్ధాశ్రమం నెలకొల్పడానికి ముందుకు రావడం వారి మానవత్వానికి నిదర్శనమన్నారు. అనంతరం పేదలకు 5 కేజీల బియ్యం పంపిణీ చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా ఎండీ. జక్కీ, కార్యదర్శిగా కె.వెంకటరత్నం, కోశాధికారిగా జీ.వీర కుమార్ ప్రమాణస్వీకారం చేశారు. అతిధులుగా లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ ఎమ్వీ. సూర్యనారాయణరాజు, చిలువూరి కృష్ణంరాజు, మోటుపల్లి శ్రీనివాసరావు, పిన్నమరాజు మురళీకృష్ణంరాజు, ఎండీ. అహ్మద్, పేర్ని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ చైర్మన్లు వంగా జ్యోత్స్న, పుప్పాల పండు, ఎండీ.మస్తాన్‌వలీ, ఎండీ. బిలాల్, అంబటి రమేష్, దాట్ల రామారాజు పలువురు కౌన్సిలర్లు, లయన్స్ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఏలూరుపాడులో జిల్లాస్థాయి కమిటీ పర్యటన

కాళ్ల : కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామంలో వ్యవసాయ భూమిని చేపల చెరువుగా మార్చు చేసే ప్రాంతాన్ని జిల్లాస్థాయి కమిటీ బుధవారం పరిశీలించారు. జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఆర్‌పీఎస్‌పీ ప్రసాద్ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ, పొల్యూషన్ శాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఏలూరుపాడు పంచాయతీ కార్యాలయంలో రైతులు, గ్రామస్తులతో అధికారులు చర్చించారు. గ్రామంలోని గాంధీ బజార్ వీధిలో రక్షిత మంచినీటి చెరువు సమీపంలో వ్యవసాయ భూములను చేపల చెరువులుగా మార్చుటకు ప్రయత్నాలు చేస్తుండగా గ్రామస్తులు గతంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో 17మంది రైతులు తమ భూమిలో వరి సాగు సరిగా పండడం లేదని చెరువు తవ్వకానికి అనుమతులు కోరుతూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు జిల్లా స్థాయి కమిటీకి సిఫార్సుచేయడంతో మత్స్య శాఖ ,రెవెన్యూ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ టీపీ కృష్ణారావు, మత్స్యశాఖ అధికారులు ప్రియదర్శిని, రాంబాబు, గ్రామస్తులు నల్లగచ్చు నాగార్జున, నిమ్మకాయల సాయి, కొట్టు ప్రభాకర్, యదాల వెంకటేశ్వరరావు, కొండపల్లి మోహన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.


టెన్త్ ఫెయిలైన విద్యార్థులు స్కూళ్లకు రావాలి



జిన్నూరులో విద్యార్థులతో మాట్లాడుతున్న నరసాపురం సబ్ కలెక్టర్ సూర్యతేజ

పోడూరు: ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు గతంలో మాదిరిగా ఖాళీగా ఉండకుండా ప్రస్తుత విద్యాసంవత్సరంలో తిరిగి 10వ తరగతి క్లాసులకు హాజరుకావాలని నరసాపురం సబ్ కలెక్టర్ సూర్యతేజ పిలుపునిచ్చారు. జిన్నూరులోని ఏఎస్ఆర్ జెడ్పీ హైస్కూలును బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం డ్రాపవుట్స్ విద్యార్థుల ఇళ్లకు, 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రాపవుట్ విద్యార్థులు మధ్యలో స్కూల్ మానకుండా క్రమం తప్పకుండా తరగతులకు హాజరుకావాలని చెప్పారు. అలాగే నూతన విద్యా విధానం నిబంధనల మేరకు 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ఇళ్లకు పరిమితం కాకుండా తిరిగి 10వ తరగతి క్లాసులకు హాజరై ఈ సారి నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని పిలుపునిచ్చారు. ఫెయిల్ అయిన విద్యార్థులు క్లాసులకు హాజరైతే మిగతా విద్యార్థులకు వర్తించే విధంగా అమ్మ ఒడి, విద్యాకానుక, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలన్నీ అందుతాయని సబ్‌కలెక్టర్ వివరించారు. దీనిపై ఉపాధ్యాయులంతా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. సబ్‌కలెక్టర్ వెంట తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు, ఎంపీడీఓ డి.సుహాసిని, ఎంఈఓ జి.సూర్యనారాయణ, ఆర్ఐ కె.రాంబాబు, సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, హెచ్ఎం సీహెచ్.శివజ్యోతి తదితరులున్నారు.

రహదారి నిర్మాణ పనుల పరిశీలన



రహదారి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: పెనుగొండ నాడు పుంత రహదారి నిర్మాణం సత్వరం చేపట్టాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశించారు. బుధవారం పెనుగొండ నాడు పుంత జగనన్న కాలనీ రహదారిని పరిశీలించారు. 280 మందికి ఇళ్ల పట్టాలు అందించామని, రహదారి ఇబ్బందులుతో నిర్మాణం నిలిచిపోయిందని, సత్వరం మౌలిక సదుపాయాల కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), ఎస్సీ సెల్ మండల కనీ్వనరు పలివెల శ్రీను, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్ కుమార్, దాసు, కుడిపూడి సుబ్రహ్మణ్యం, పోడూరు అప్పాజీ, నాడు దుర్గారావులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

పెనుగొండ, సిద్ధాంతంల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సహకరించాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం సిద్ధాంతం ఇసుక ర్యాంపును పరిశీలించారు. సిద్ధాంతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలం పూడిక చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా పెనుగొండలో నాడు పుంత రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. వర్షాలు సమీపిస్తున్నందున వీటికి ఇబ్బందుల ఏర్పడే అవకాశం ఉందన్నారు. లారీల యజమానులు సహకరించి వీటి పూడికకు తోడ్పాటు నివ్వాలన్నారు. వేగంగా పూర్తి చేయడానికి సహకరించాలన్నారు.

శ్రీరంగనాథరాజును కలిసిన సత్యసుధామ

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మోనటరింగ్ జిల్లా కమిటీ సభ్యురాలు నియమితురాలైన సత్య సుధామ మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం తూర్పుపాలెంలో కలసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సూచించారు.

ఓబీసీ సమస్యపై కలెక్టర్‌కు వినతి

పాలకొల్లు సెంట్రల్: పశ్చిమగోదావరి జిల్లాలో నివసిస్తున్న తూర్పుకాపులకు మాన్యువల్ ఓబిసి సమస్యపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు సంఘ నాయకులు లోపింటి చిరంజీవి తెలిపారు. మంగళవారం భీమవరంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. ఈ సందర్భంగా బుధవారం చిరంజీవి మాట్లాడుతూ గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన రేవు ముత్యాలరాజు జారీ చేసిన ఆర్డినెన్స్‌ను మండల అధికారులు ఒకొక్కరు ఒక్కో రకంగా అర్థం చేసుకుంటున్నారన్నారు. దీనివల్ల తూర్పుకాపు విద్యార్థులకు కావాల్సిన నాన్ క్రిమిలేయర్ గానీ సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించిన మాన్యువల్ ఓబీసీ విషయంలో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మాన్యువల్‌గా ఓబీసీ సర్టిఫికెట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించి వినతిపత్రం ఇచ్చామన్నారు. సమస్యను త్వరలో పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్నాడ శ్రీను, శిలా సత్యనారాయణ, గేదెల శ్రీనివాస్, పొట్నూరి రమేష్, కుడిగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ క్రీడాకారులకు మార్టేరులో ఉచిత శిక్షణ

పెనుమంట్ర: మండలంలోని మార్టేరులోని ఖండవల్లి కిశోర్ చారిటబుల్ ట్రస్టులో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన పదిమంది బాస్కెట్ బాల్ క్రీడా విద్యార్థులకు ఉచిత శిక్షణ హాస్టల్ వసతి కల్పించనున్నట్లు మార్టేరు ఎంపీటీసీ సభ్యుడు గుడిమెట్ల లక్ష్మణరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, భారతీయ విద్యాభవన్స్ వారి సహకారంతో ఈనెల 8న మార్టేరులోని శ్రీవేణుగోపాల ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సెలక్షన్స్ నిర్వహిస్తున్నామన్నారు. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాకు చెంది 170 సెంటీ మీటర్లు పొడవు ఉండి, 8 నుంచి పదో తరగతిలోపు విద్యార్థులు మాత్రమే ఈ సెలక్షన్స్‌కు అర్హులని ఆయన తెలిపారు. అంతర్జాతీయ క్రీడాకారుడు సత్తి సుబ్బన్నరెడ్డి ఆధ్వర్యంలో కోచింగ్ నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు 944025 55555, 85003 03303 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.